


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 10 సెప్టెంబర్ 2024 : పేజీలు 8

## బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు

2లో













అనధికారకంగా కోట్ల రూపాయల దందా,,
చక్రం తిప్పుతున్న ప్రముఖ సామాజిక వర్గ నాయకులు,,
ప్రభుత్వానికి భారీగా గండి,,,,
అనధికార బ్యాంకులను నడుపుతున్న ఘనులు,,,
హుండీ వ్యాపారంతో అడ్డగోలుగా నల్లధనం
గల్ఫ్ దేశాల ను ఆధారంగా చేసుకుని రాజంపేటలో హవాలా

మీకు ఇతర దేశాల నుండి మీ వారు పంపే డబ్బు క్షణంలో కావాలా అయితే మా దగ్గరికి రండి. విదేశాల్లో ఉన్న మీవారు అక్కడ కరెన్సీ మా వాళ్లకు ఇస్తే ఇక్కడ క్షణాలలో మీకు మేము ఇండియన్ కరెన్సీ ఇస్తాం. ప్రస్తుతం రాజంపేటలో ఎటువంటి అనుమతులు, నిబంధనలు లేకుండా జరుగుతున్న హవాలా వ్యాపారం. దీనినే మరో పేరుతో ఉండి వ్యాపారం అని కూడా అంటారు. అయితే విదేశాల్లో ఉన్నవారు బ్యాంకుల ద్వారా కానీ, ఇతర మార్గాల ద్వారా గాని పంపిస్తే అక్కడి బ్యాంకులు కమిషన్ల రూపంలో చెల్లించాల్సి వస్తుంది. మరి అలాంటి కమిషన్లు ఇతర వ్యక్తులు ఖాతాల్లోకి వెళుతూ ప్రభుత్వానికి భారీగా గండి పడుతున్న, బహిరంగంగానే ఈ వ్యాపారం కొనసాగుతున్న అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి. మరి మినీ కువైట్ కా పిలవబడే రాజంపేటలో అయితే ఈ హవాలా వ్యాపారంతో కోట్ల రూపాయలు గడిచిన ఘనులు ఎంతోమంది ఉన్నారు. వార్త 4లో

# పెట్రోల్ బంకుకు రాజకీయ గ్రహణం వీడేనా..

ప్రోటోకాల్ వివాదంతో ఆగిన ప్రారంభోత్సవం
మూడుసార్లు వాయిద ...
11 లక్షల డీజిల్, పెట్రోల్ నిరుపయోగం
లక్షల రూపాయలు పెట్రోల్, డీజిల్ ఆవిరి
తలలు పట్టుకుంటున్న అధికారులు

బద్వేలు, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మైదుకూరు రోడ్డులో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దాదాపుగా లక్షల రూపాయలతో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టారు. ప్రోటోకాలో వివాదంతో రాజకీయ గ్రహణం పటడముతో నిరుపయోగంగా మారింది బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ వెంకటసుబ్బయ్య అకిస్మకముగా మరణించడంతో 4లో



## బద్వేల్‌లో వైభవంగా గణేష్ నిమజ్జన ఊరేగింపు

### వాడవాడలో అన్నదాన కార్యక్రమం - ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు



బద్వేలు రూరల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పట్టణంలో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమం వైభవంగా ఉత్సాహంగా జరిగింది మూడు రోజులపాటు పూజలు నిర్వహించి మధ్యాహ్నం వాడ వాడల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఊరేగింపుగా గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వాహకులు నిర్వహించారు ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తూ యువకులు రంగులు చల్లుకుంటూ మేల తాళాలతో ఊరేగింపు కార్యక్రమం జరిగింది బద్వేల్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో కాలువపల్లె సర్పంచి పసుపులేటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గర పసుపులేటి రమణయ్య తో కలసి సోమవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమము భారీ స్థాయిలో నిర్వహించారు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కులుకు భజన కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి బద్వేల్ పెద్ద చెరువు సిద్ధవట్టం పెన్నా నది లో విగ్రహాలను నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేతిబోయిన నాగయ్య రావణ బోయిన మురళి సంపతి వెంకటసుబ్బయ్య పెద్ద సంఖ్యలో భక్తులు గణేష్ నిమజ్జన కమిటీ నిర్వాహకులు యువకులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు పరిధిలోనే ఆస్తులుండాలి

### ఆప్ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా



వేంపల్లె, మేజర్‌న్యూస్: వక్ఫ్ బోర్డుకు సంబంధించిన ఆస్తులు ఆ బోర్డు పరిధిలోనే ఉండాలని ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహంతుల్లా డిమాండ్ చేశారు. సోమవారం స్థానికంగా ఆప్ నాయకులతో కలిసి కేంద్రం తెచ్చిన వక్ఫ్ బోర్డు రద్దు బిల్లుకు వ్యతిరేకంగా ఆన్లైన్ పద్ధతి ద్వారా ప్రజల కు ఆయన అవగాహన కల్పించా రు. విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు రద్దు బిల్లుకు వ్యతి రేకంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. దేశంలోని ముస్లింల హక్కులను కాలరాసే విధంగా కేం ద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. వక్ఫ్ బోర్డు రద్దు బిల్లును ఇండి యా కూటమి వ్యతిరేకిస్తోందన్నారు. ఈరోజు ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ ఆస్తులను కేం ద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోందని, రేపు, ఎల్లుండి హిందూ ఆల యాల ఆస్తులు, క్రిష్టియన్ చర్చీల ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుని అదానీ, అంబానీల కార్పొరేట్ సంస్థలకు అప్పగించే అవకాశం ఉందన్నారు. ఇలా దేశంలోని అన్ని మతాల, వర్గా ల ప్రజలకు నిలువ నీడ లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వ దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. దీన్ని తిప్పికొట్టేందుకు ప్రతి పౌరుడు రిజెక్ట్ ది వక్ఫ్ బోర్డు బిల్లుకు అనుకూలంగా ఇమెయిల్ ద్వారా పార్లమెంటు సెషన్ కు పంపాలని కోరారు. దేశ ఐక్యమత్యమే మహాబలం అని ఎందరో మహానీయులు వారి ప్రాణాలు త్యాగం చేశారన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఈ బిల్లుకు వ్యతిరేకంగా నిలవాలని పిలుపునిచ్చారు.

## పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలంలోని తిప్పిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పత్తి పంటను సోమవారం వ్యవసాయ శాఖ అధికారులు మరియు శాస్త్రవేత్తలు పత్తి పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ఏప్రిల్ మాసంలో సాగుచేసిన పత్తి పంటకు గులాబీ రంగు రాకుండా నివారించేందుకు ప్రొసీ నో, పాన్ రెండు మిల్లీమీటర్లు లేక క్లోరిఫాస్ 2.5 మిల్లీ లీటర్ల పిచికారి చేయాలన్నారు అలా చేయడం వలన పురుగును నివారించవచ్చు అన్నారు కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ రమణారెడ్డి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వీరయ్య పెండ్లి మరి వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు, కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## కిలో తెల్లవాయిలు 360 రూపాయలు..

### వినియోగదారులకు నిత్యావసరాల షాక్



ముద్దనూరు మేజర్ న్యూస్: నిత్యావసర సరుకుల ధరలు వింటోంటేనే సామాన్య ప్రజలకు కరెంట్ షాక్ కొట్టి నట్లవుతోంది. మామూలుగా కరెంటు ముట్టుకుంటేనే షాక్ కొడుతుంది కానీ ఇక్కడ మాత్రం నిత్యవసరాల ధరల వింటోంటేనే షాక్ కొట్టినట్లు అవుతోంది. వంటకు నిత్యం అవసరమైన తెల్లవాయల కిలోధర 360 రూపాయలకు చేరింది .అంటే పావు కిలో 90 రూపాయలు. పావు కిలో 90 రూపాయలు పెట్టి కొనలేని పేదవారు తెల్లవాయలకు భయపడిపోతున్నారు. వీటి ధర ఇంకా రెండింతలు పెరిగే అవకాశం ఉందన్న వ్యాపారస్తుల మాటలు సామాన్యులకు భీతిని, కలిగిస్తోంది. దీంతో ఇక పేద ప్రజలకు తెలవాయిలు, ధర తగ్గేంత వరకు దూరమైనట్లే. ఇకపోతే ఇతర నిత్యావసర సరుకుల ధరలు కూడా పోటాపోటీగానే ఉన్నాయి. కిలో వట్టి మిరపకాయల ధర 260 రూపాయలు. అలాగే కిలో కందిబేడల ధర 170 రూపాయలు పలుకుతోంది. సరుకుల ధరలు ఈ స్థాయిలో పెరిగిపోతుండడంతో సామాన్యులకు వీటితో తయారయ్యే వంటలు కూడా, కరువు అవుతున్నాయి. ఈ స్థాయి ధరలను అందుకునే స్థితిలో లేనివారు ఇబ్బందులు పడుతున్నారు. పేదలు మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ అధికారులు పెరిగిన ధరలను తగ్గించేందుకు అవసరమైన చర్యలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ విషయమై ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని పేద, మధ్యత రగతి ప్రజలు వాపుతున్నారు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : గణేశ చతుర్థి సందర్భంగా వాడ వాడల కొలువుతీరిన గణనాథులను 1,3,5,7,9,11రోజులల్లో గంగమ్మ ఒడిలోకి, మేల తాళాలు, డప్పు వైద్యాలతో, కోలాటాలతో భక్తిశ్రద్ధలతో గణనాథుని సాగనంపడం చూస్తుంటాం. సోమవారం మూడో రోజు కావటంతో వాడ వాడలా గంగమ్మ ఒడిలోకి పయనమై వెళుతున్న గణపతి విగ్రహాలు. మండలంలో అన్ని గ్రామాలలోని గణనాథులను ఆడ మగ పెద్ద పిల్ల అందరూ కలసి గంగమ్మ ఒడిలోకి సాగనంపుతున్నారు. ఎటు చూసినా నీరు ఉండడంతో తల్లిదండ్రులు వినాయక కమిటీ వారు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిమజ్జనానికి వెళ్లు వారిని కోరుచున్నారు.

## బ్రహ్మంగారిమఠం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు



బ్రహ్మంగారిమఠం మేజర్‌న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం నేపథ్యంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం ఇచ్చారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని గణేష్ విగ్రహాల నిమజ్జనం జరిగే ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి ఘటనలకు తావు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనం ప్రాంతాలలో పిల్లలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య సిబ్బంది, అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట మైదుకూరు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్, మైదుకూరు రూరల్ సి.ఐ శివశంకర్, ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీకి రూ.15,116లు ఆర్థికసాయం



పులివెందుల, మేజర్‌న్యూస్: రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీకి లిసారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రూ.15,116లు ఆర్థిక సాయం చేశారు. రెడ్డి కమ్యూనిటీ ఆధ్వర్యంలో రెడ్ల ఘన చరిత్రను రాబోవు తరాలవారికి రెడ్డి జాతి వైభవాన్ని గురించి తెలుసు కొనుటకు వీలుగా "రెడ్ల ఘన చరిత్ర" పుస్తకం రూపంలో రేపటి తరాలకు అందించాలని ఉద్దేశంతో ప్రచురణ కోసం వైయస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలంకు చెందిన లిసారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులు సహృదయంతో ధన సహాయాన్ని రెడ్డి కమ్యూ నిటీ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్ర రెడ్డికి సభ్యులు రాష్ట్ర కార్య దర్శి ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి అందజేయడం జరిగింది. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ తరపున రాష్ట్ర అధ్యక్షులు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాలువ శ్రీలత రెడ్డి ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, జాతీయ కన్వీ నర్ వల్లపురెడ్డి వెంగళరెడ్డి, కోశాధికారి జి. శివనాగిరెడ్డి రాష్ట్ర యూత్ కార్యదర్శి ఒంటెద్దు నాగేశ్వర్ రెడ్డి, రాయలసీమ యూత్ కన్వీనర్ చప్పిడి జగదీశ్వర్ రెడ్డి, లిసారెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## ఘనంగా వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివ రెడ్డి జన్మదిన వేడుకలు



వేముల మేజర్ న్యూస్: వైఎస్ఆర్సీపీ వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివరెడ్డి 64 వ జన్మదిన వేడుకలు వేముల మండలం పేర్నపాడు గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఏర్పాటు చేసినటువంటి భారీ కేకును వేముల మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబ శివరెడ్డి, భార్య సత్య ప్రభవతమ్మతో కలిసి కట్ చేశారు. అనంతరం అందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సాంబ శివ రెడ్డి ప్రజల మనిషి అని,నిత్యం ప్రజల కోసం పరితపిస్తూ, మండల అభివృద్ధికోసం ఎంతో కృషి చేశారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల యువ నాయకులు ,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి లడ్డు కైవసం చేసుకున్న దడ్డు కుటుంబ సభ్యులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: వై కోట క్రాస్ రోడ్ మిట్టమీద పల్లె అనంత రాజంపేట వినాయక చవితి లడ్డును 2 లక్ష రూపాయల వేలంపాటకి దడ్డు వెంకట సుబ్బయ్య కుటుంబ సభ్యులు కైవసం చేసు కున్నారు ఈ సందర్భంగా వినాయక చవితి కమిటీ సభ్యులు ముద్ద పోలూ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రత్యేక లడ్డుని వేలంపాట వేసి అందులో వచ్చిన నగదును గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి అన్నదాన కార్యక్రమాలకి ఖర్చుల నిమిత్తం కేటాయించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ముద్దపూలు కుటుంబ సభ్యులు దండు వెంకటసుబ్బయ్య నాగరాజ్ వంశీ కృష్ణ తరుణ్ తేజ్ మెహర్ శివ శ్రీనివాస్ ధీరజ్ రాయల్ గ్రామ కమిటీ సభ్యులు ముద్దపూలు రామసుబ్బయ్య ఇయ్యాలమని ఆది వెంకటేష్ ఆంజనేయులు గ్రామంలోని యువత జనసైనికులు మహిళలు పాల్గొన్నారు.

## రాళ్లచెరువు పల్లెలో వినాయక చవితి వేడుకలు




ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపలి మండలం రాళచెరువు పలి గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు కమిటీ సభ్యులు మహేంద్ర విష్ణు రవి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం లడ్డును వేలంపాట వేయ డం జరిగింది ఈ లడ్డును మహేంద్ర లక్ష రూపాయలకే కైవసం చేసుకున్నారు లడ్డు బాన సంచాల పేలుస్తూ డబ్బు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు యువత మహిళలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి ఎస్ఐగా రమణయ్య



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి ఎస్ఐగా పి.వి రమణయ్య సోమవారం బాధ్యతలు స్వీక రించారు, ఇక్కడ పనిచేస్తూన్న ఎస్ఐ లోకేష్ రెడ్డి బదిలీ పై వెళ్లడంతో ఆతని స్థానంలో మదనపల్లి తాలూకా స్టేషన్ నుంచి డిఐస్పీ ఆదేశాల మేరకు రమణయ్య తంబల్లపల్లికి వచ్చారు, ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజల ప్రశాంత వాతావరణం కోసం విధులను సమర్ధ వంతంగా నిర్వహిస్తామని తెలిపారు, ప్రధానంగా ఆసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారిస్తున్నట్లు ఆయన తెలిపారు, మండల పరిధిలో పేకాట, మట్కా, కోడిపందాల పై ఉక్కుపాదం మోపుతానన్నారు, ప్రజల కోసం ప్రజల సహకారంతో వారికి నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు, అనం తరం బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రమణయ్యకు టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, సిద్దమ్మ, పురుషోత్తం, తులసీధర్ నాయుడు, మరియు టీడీపీ నాయకులు సన్మానించారు.

# బొజ్జ గణపయ్య మా మొర ఆలకించయ్య

### పంతగాని నరసింహ ప్రసాద్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ బొజ్జ గణపయ్య మా మొర ఆలకించయ్య అంటూ గణపయ్య నిమజ్జన వేడుకలలో రైల్వేకోడూరు టిడిపి నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ వేడుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రైల్వేకోడూరు పట్టణంలోని లక్ష్మీ నగర్, బజారు వీధి, కొత్తకోడూరు, నరసరావుపేట, డాల్ఫిన్ వీధి, తదితర గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గణనాథుని నిమజ్జన వేడుకలలో ఘనంగా పూజలను పంతగాని గాని నరసింహ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన సందర్భంలో తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వరదల నుండి ప్రజలను సురక్షితంగా కాపాడడంలో ఆయనను ఈ ప్రభుత్వాన్ని చల్లంగా చూడయ్యా అని గణపతి దేవుడిని వేడుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ తెలిపారు. ప్రతి ఏటా గణపతి పూజలలో ఆనవాయితీగా పాల్గొంటున్నారని కోడూరు ప్రజలు చూపిస్తున్న అభిమానం మరువ రానిదని పంతగాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్ నాయుడు, దినేష్ నాయుడు, రామకృష్ణ, మందపాటి శంకరయ్య, ఆచారి, చిగురుపాటి శంకర, మిట్ట వీధి మధు, ఆర్యవైశ్య నాయకులు మావిళ్ళ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం పంత గాని నరసింహ ప్రసాద్ ను పురవీధుల్లో ఘనంగా సన్మానించి పూలమాలలతో ముంచెత్తారు.

## కొల్లావారిపల్లెలో కోలాహలంగా గణేష్ నిమజ్జనం



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట రూరల్ మండలం కొల్లావారి పల్లి గ్రామంలో సోమవారం కొల్లవారిపల్లె యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష నిమజ్జనం, లడ్డూ వేలం పాట వేడుక జరిగింది. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం జరిగిన లడ్డు వేలం పాటలో స్వర్ణ వెంకటయ్య ఒక లక్ష 13 వేల రూపాయలకు వేలం పాటలో లడ్డు దక్కించు కున్నారు. అనంతరం బాజా భజంత్రీలతో వేడుకగా గణేశ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో మోదేపల్లి వేణుగోపాల్ నాయుడు, శవన సతీష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి గణపతి బొప్పా మోరియా, జై బోలో గణేష్ మహరాజ్‌కి అంటూ నినాదాలు చేశారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నవితరణ గావించారు.

# పాపిరెడ్డిపల్లి సివోకమ్మపల్లి గ్రామాలలో వినాయక చవితి వేడుకలు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఓబులవారిపల్లె మండలం చిన్నవరంపాడు కమ్మపల్లి గ్రామంలో ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువ నాయ కులు కోటేశ్వరరావు ఈశ్వరరావు గజేంద్ర నాయుడు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చి బాణసంచాలు పేలుస్తూ డబ్బు వాయి ద్యాలు నడుమ వినాయక నిమర్జనం కార్య క్రమం నిర్వహించారు చిన్నవరంపాడు కమ్మపల్లి వినాయకుని మర్చినం కార్యక్రమం లో రవీం ద్ర నాయుడు ఈశ్వర్ నాయుడు రమేష్ నాయుడు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది పాపిరెడ్డి పల్లె గ్రామంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించారు అనంతరం లడ్డు వేలం పాటలో కొనుగోలు చేశారు.కార్యక్రమంలో చల్ల వెంకట్రెడ్డి సరస్వతమ్మ సుధీర్ రెడ్డి దంపతులు విగ్రహం దాతలు కాగా లడ్డు చల్ల వెంకట్ సుబ్బారెడ్డి విరాళంగా అందజేశారు. కొండ్రెడ్డి లక్ష్మి దేవి అన్నదాతగా నిలిచారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు చల్లారామిరెడ్డి ముక్క మనోహర్ రెడ్డి సురేష్ రెడ్డి చల్ల సుధీర్‌రెడ్డి శ్రీకాంత్ రెడ్డి దీపక్ రెడ్డి సురేష్ వెంకటరమణ పాల్గొన్నారు

## 30 శాతం ఐ.ఆర్‌ను వెంటనే ప్రకటించాలి

### కొత్త పిఆర్సి కోసం కమిటీని నియమించాలి
### ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి డిమాండ్



రాయచోటి, మేజర్ న్యూస్: కొత్త పిఆర్సి అమలులోనికి వచ్చేంతవరకు ఉపాధ్యా యులకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎస్టియు అన్న మయ్య జిల్లా అధ్యక్షులు అంకం శివారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సంబేపల్లి ఉన్నత పాఠశాలలో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ కొత్త పిఆర్సి కోసం కమిటీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలన్నారు. గత ప్రభుత్వం నిలుపుదల చేసిన పిఎఫ్, ఏపీజిఎల్ఐ, పదవీ విరమణ ప్రయోజనాలు, సంపాదిత సెలవుల నగదు చెల్లింపు వంటి పాత బకాయిలను చెల్లిం చేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పని సర్దుబాటులో జరిగిన లోపాలను సవరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు స్టేట్ కౌన్సిలర్ మురళి కుమార్, డిస్టిక్ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రాజారెడ్డి, సంఘ నాయకులు దామోదర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి , ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించండి

### టిడిపి యువ నాయకులు సాయి వికాస్



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ రైల్వేకోడూరు నియోజకవర్గంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రజలు యువ కులు తగిన జాగ్రత్తలు పాటించాలని రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు సాయి వికాస్ రెడ్డి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో అందరూ తప్పక జాగ్రత్తలు పాటించి పోలీసుల నిబంధనలను పాటించాలని ఆయన తెలియజేశారు. చిన్నారులు ఎక్కువ ఉత్సా హంగా పాల్గొంటారని పెద్దలు చిన్నారుల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఐదు మండలాలలో జరుగుతున్న ఈ నిమజ్జన కార్యక్రమంలో తప్పక జాగ్రత్తలు పాటించి పోలీసు వారికి సహకరించాలని ఆయన అన్నారు.

## అన్నగారిపల్లి పంచాయతీ అభివృద్ధిపై దృష్టి సారించండి

### పోతుల సాయినాథ్



తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ తంబళ్లపల్లి మండలంలోని అన్నగారిపల్లి పంచాయితీని అన్నివిధాలా అభివృద్ధి చెందేలా చూడాలని నియోజకవర్గ జనసేన ఇంచార్జి పోతుల సాయినాథ్ ఎంపిడిఓ సురేంద్రనాథ్‌ను కోరారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీటికాలువలు,సీసీ రోడ్లు, వాటర్ ట్యాంక్ తోబాటు అన్ని రకాలుగా అభివృద్ధి పను లపై దృష్టి సాధింఛాయాలని తెలిపారు, ఆయన వెంట పురుషోత్తం, నరసింహులు, నరేంద్ర, వెంకటప్ప, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వీని యోగం చేసుకోండి

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ స్థానిక టియన్ వెంకట సుబ్బా రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐ నందు జరిగే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నైపుణ్య అధికారి బి.హరికృష్ణ రావు,ప్రిన్సిపాల్ శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలి పారు. పదవ తరగతి, ఇంటర్,ఐటీఐ, డిగ్రీ, బిటెక్, ఫిప్లొమా, ఎంబీఏ, పీజీ విభా గాలకు చెందిన 18 నుంచి 35 సంవత్స రాలు వయస్సు గల నిరుద్యోగ యువత విద్యార్హత సర్టిఫికేట్స్, జిరాక్స్, ఆధార్, పాస్ పోర్టు ఫోటోలతో బుధవారం ఉదయం 10 గంటలకు హాజరు కావల న్నారు, వివరాలకై 9618655759ను సంప్రదించాలన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ



పెనగలూరు, మేజర్ న్యూస్ మండలంలోని ఇండ్లూరు కొత్తపల్లి గ్రామం లో వెలిసినటువంటి కార్యసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో రోజురోజుకు భక్తుల రద్దీ విపరీతంగా పెరుగుతూ ఉంది. రాబోవు రోజులలో రెండవ కాణిపాకంగా మారుతుందని భక్తులు విశ్వాసనీయంగా తెలియజేసారు. సెప్టెంబర్ 9 సోమవారం మండల పూజలోని 32వ రోజు సందర్భం గా కీర్తిశేషులు నల్లం రమణయ్య వారి ధర్మపత్ని ఓబులమ్మ మరియు చలపాటి విజయ నరసింహులు వారి ధర్మపత్ని ప్రమీలమ్మ వీరిరువురు ఉభయదారులు కలిసి ఆలయ పూజారి వి.వి నాగరాజు శర్మ తో అభిషేకాది పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ వెల్ఫేర్ కౌన్సిల్ నూతన కమిటీ ఏర్పాటు

### ఉపాధ్యక్షులుగా అనంత (సొసైటీ) రామచంద్ర ఏకగ్రీవ ఎన్నిక



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంటుగా అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణానికి చెందిన అనంత రామచంద్ర ఎన్నికయ్యారు. ఈ శుక్రవారం జరిగిన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల సమావేశంలో జరిగిన ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ,వైస్ ప్రెసిడెంట్లను ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్, ఆప్కో ప్రెసిడెంట్, విశ్రాంత డిఎంఓ ఏవీ రమణ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీగా పూజల అర్జున్,వైస్ ప్రెసిడెంట్లుగా అనంత రామచంద్ర,మంత్రి బాబును ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి రెండు తెలుగు రాష్ట్రాల చేనేత పరిశ్రమ సంబంధిత వ్యవహారాలలో ఉత్పన్నమయ్యే సమస్యలను రెండు రాష్ట్రాల ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కార దిశగా పోరాటం చేస్తామన్నారు.రెండు రాష్ట్రాల ముఖ్య మంత్రులు,చేనేత శాఖామంత్రులు, ప్రధాన కార్యదర్శులు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శులు, ఆప్కో,టెస్కో మేనేజింగ్ డైరెక్టర్లు,చైర్మన్లు,చేనేత జౌళి శాఖ కమిషనర్లు,జిల్లాల కలెక్టర్లు మరియు సంబంధిత శాఖల అధికారులందరూ సహాయ సహకారాలు అందించ వలసి నదిగా కోరుతున్నామన్నారు. ఇందులో భాగంగా వైస్ ప్రెసిడెంట్ అనంత (సొసైటీ) రామచంద్ర మాట్లాడుతూ తనను గుర్తించి అవకాశం ఇచ్చిన హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ పీపుల్ వెల్ఫేర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండ,చేనేత రంగం మనుగడకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చేవిధంగా కృషి చేస్తామన్నారు.మదనపల్లి చేనేత రంగానికి గుర్తింపు నిర్విరామ కృషి చేస్తానని తెలిపారు.

# న్యూఢిల్లీ ఏఎస్ డిసీతో మిట్స్ అవగాహన ఒప్పందం




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్ మెంట్ కౌన్సిల్,న్యూ ఢిల్లీ (ఏఎస్ డిసీ) మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకునట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం ద్వారా కళాశాలలోని విద్యార్థులు అధ్యాప కులు ఆటోమోటివ్ రంగంలో నైపుణ్యం పెంపొందిచడానికి మంచి అవకాశమన్నారు. దీని ద్వారా ఆటోమోటివ్ సెక్టార్లో నైపుణ్యాభివృద్ధి (ఏఎస్ డిసీ) యొక్క శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయడం మరియు విద్యార్థులకు సర్టిఫికేషన్ కోర్సులకు యాక్సెస్తో సహా అనేక రకాల శిక్షణ కార్యక్రమాలను పెంపొందిస్తుందన్నారు.ప్రస్తుతం భారత దేశం అంతటా ఆటోమోటివ్ నైపుణ్యా లను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభత్వాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు.ఈ ఒప్పంద కార్యక్రమంలో అరిందమ్ లాహిరి,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఏఎస్ డిసీ) కళాశాల గవర్నింగ్ బాడీ మెంబర్ టి.జి.రవికుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రశాంత్ నగర్ వినాయకుడి నిమజ్జనోత్సవం



మదనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ప్రశాంత్ నగర్ నందు వెలసిన వినాయకుడి నిమజ్జనోత్సవం కేరళ వాయిద్యాలు, దేవన ప్రతిబింబల కళాకారులు మధ్య ప్రశాంత్ నగర్ యూత్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేరళ వాయిద్యాలతో పాటు దేవుని ప్రతి బింబం కళాకారులు మంగళ వాయి ద్యాల మధ్య ఘనంగా నిమజ్జనం నిర్వహించడంతోపాటు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.లడ్డు వేలం కూడా సుమారు మూడు లక్షలపైన లడ్డూ వేలం పలికినట్లు ధర నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి,శ్యాం కుమార్ రెడ్డి,యోగి,రవి పాల్గొన్నారు.

# గంగమ్మ చెంతకు గణనాథులు

### సిద్దవటం పెన్నానదిలో ఘనంగా నిమజ్జనం







సిద్ధవటం మేజర్ న్యూస్ మండలకేంద్రమైన సిద్ధవటం పెన్నానదిలో సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా జరిగింది. సిద్ధవటం, అట్లూరు, , ఒంటిమిట్ట మండలంలోని కొన్ని గ్రామాల నుంచి, కడప తదితర ప్రాంతాల నుంచి మూడవ రోజు నిమజ్జనానికి వచ్చిన గణపతి ప్రతిమలను నిర్వాహకులు పెన్నానది హైలెవల్ వంతెన నుంచి క్రేన్ సహాయంతో పోలీసుల బందోబస్తు నడుమ నిమజ్జనం చేశారు. ఒంటిమిట్ట సీఐ క్రిష్ణంరాజు నాయక్, సిద్ధవటం ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. తహసీల్దార్ మురాషావలి, ఎంపిడిఓ జవహర్ బాబు, వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# 130 ట్రాక్టర్లతో వినాయక ఊరేగింపు, నిమజ్జనం



పీలేరు మేజర్ న్యూస్ అన్న మయ్య జిల్లా పీలేరు పట్టణంలో సోమవారం 130 వరుస ట్రాక్టర్లతో వినాయక విగ్రహాల ఊరేగింపు జరిగింది. మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైనది. తొలుత నెహ్రూ వీధిలోని శ్రీ కనకా పరమేశ్వరి ఆలయం నుండి ప్రారంభమైనది. 30 సంవత్సరాల మునుపు ఆర్యవైశ్యం సంఘం వారు ఒక విగ్రహంతో ఊరేగింపు ప్రారంభించారు. అది అంచెలంచెలుగా పెరిగి నేడు 130 కు చేరుకుంది. నెహ్రూ వీధి ,గాంధీ వీధి, బ్రాహ్మణ వీధి, సదుం రోడ్డు, బైపాస్ రోడ్డు, క్రాస్ రోడ్డు కడప రోడ్డు మీదగా సాగిన ఈ ఊరేగింపు రాత్రి 12 గంటలకు అయ్యప్ప నాయుని చెరువులో నిమజ్జనం చేశారు. బిజెపి ఆర్యవైశ్య సంఘం ,పంచాయతీ వారు కలిసి విగ్రహాల నిమర్జనానికి చెరువులో విద్యుత్ లైట్లను ఏర్పాటు చేశారు. సాయంత్రం పంచాయతీ కార్యాలయం ఎదుట బిజెపి నాయకులు స్వాగతం పలికారు ఆహ్వాన స్వాగతం పలికారు. కేరళ వాయిద్యాలు, బళ్లారి డ్రమ్ములతోపాటు స్థానిక మేళా తాళాలతో ఊరేగింపు జరిగింది. ఎలాంటి అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మధ్యాహ్నం నుండి ఆర్టీసీ వారు బస్సులు నిలిపివేశారు సుమారు లక్షమంది ఈ కార్యక్రమాన్ని చూసి ఆనందించారు. కార్యక్రమంలో హిందువులతో పాటు ముస్లిం యువకులు మహిళలు పాల్గొన్నారు. విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు సంఘటనలు జరగకుండా రాయచోటి ఇన్చార్జ్ డిఎస్పి సుధాకర్, కలికిరి సిఐ రెడ్డి శేఖర్ రెడ్డి, పీలేరు ఎస్సై బాలకృష్ణ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది.

# జ.వి.వే నూతన జిల్లా అధ్యక్షుడిగా సమీర్ బాష



సిద్ధవటం మేజర్ న్యూస్ ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జనవిజ్ఞాన వేదిక జిల్లా వార్షిక సమావేశంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ పటాలములో ఉపాధ్యా యుడిగా పని చేస్తున్న సమీర్ బాషను జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వైవియూ ప్రొఫెసర్ వెంకట్రామిరెడ్డి ,ఎస్. వి. ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ వీర సుదర్శన్ రెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు రఘు నాథరెడ్డి, తవ్వా సురేష్, దేవదత్తం, వెంకటసుబ్బయ్య, సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న, నగర ప్రధాన కార్యదర్శి శివరాం పాల్గొన్నారు. సమీర్ బాష 2008లో జన విజ్ఞాన వేదికలో వేంపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా అరంగేట్రం చేశారు. వేంపల్లిలోని శ్రీ రామ్ నగర్ లో(గుట్టమీద) ఉన్న ప్రాథమిక పాఠశాలలో దయ్యాలు, భూతాలు ఉన్నాయని తల్లిదండ్రులు పిల్లల్ని స్కూలుకు పంపించక నెల రోజులుగా స్కూలు మూతపడితే, తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో అక్కడ స్థానికంగా ఉన్న నాయకులతో, సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించి వాళ్ళలోని అపోహలను తొలగించి స్కూలును మరలా తెరిపించి తల్లిదండ్రులు,పిల్లల్ని స్కూలుకు పంపించే క్రమంలో కీలక పాత్ర పోషించారు. ఒంటిమిట్టకు బదిలీపై వచ్చిన తర్వాత అక్కడ మండల అధ్యక్షుడుగా ఉండి పలు రకాల కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులు, ప్రజలు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకునే విధంగా వాళ్లలో చైతన్యం తె చ్చారు. జన విజ్ఞాన వేదిక లో మెజీషియన్ గా, గాయకుడిగా కూడా ఉంటూ తన వంతు కృషి చేస్తూ ఎన్నో కార్యక్రమాల్లో మ్యాజిక్ ద్వారా, పాటల ద్వారా ప్రజల్లో మూఢనమ్మకాలను తొలగించడానికి విశేష కృషి చేస్తున్నారు. ఆ తరువాత జన విజ్ఞాన వేదికలో జిల్లా కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా, కోశాధికారిగా పనిచేసి సంఘము అభివృద్ధికి సేవలు అందించారు. ఆయన జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో పలు సంఘాలు, ఉపాధ్యాయులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# వినాయక మండపాన్ని సందర్శించిన చమర్తి



రాజంపేట, మేజర్ న్యూస్ రాజంపేట మండలం, మదన గోపాల పురం గ్రామపంచాయతీ పరిధిలోని ఇసుకపల్లి గ్రామం నందు పర్యటిస్తూ ముందుగా గ్రామస్తుల ఆహ్వానం వినాయక మండ పాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వ హించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు ఆయన స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్లమెంట్ యువ నాయకులు చమర్తి మహేష్ రాజు, వినోద్ కుమార్ రాజు,మండల పార్టీ అధ్యక్షులు ఆర్.సతీష్ రాజు,మండల సీనియర్ నాయకులు జీ.వి సుబ్బరాజు, విశ్వనాథ రాజు, ప్రసాద్ రాజు, ఉప సర్పంచ్ రుద్ర నారాయణ రాజు, తెలుగు యువత పార్లమెంట్ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సూర్యనారా యణ రాజు, గ్రామ యువత పాల్గొన్నారు.

## మేకావారిపల్లెలో గణపతి లడ్డు రెండు లక్షల ఎనబై వేలు



రాజంపేట, మేజర్ న్యూస్బీరాజంపేట రూరల్ మండలం మేకావారిపల్లె గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా 30 కేజీల లడ్డూను వేలం పాట నిర్వహించారు.ఈ వేలం పాట లో బొట్టా నరసింహులు నాయుడు రెండు లక్షల యనబై వేల రూపాయలకు లడ్డూను కైవసం చేసు కున్నారు. వేలం లడ్డూను భక్తిశ్రద్ధలతో గ్రామంలో భక్తులకు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమాలు టీడీపీ నేత గన్నె సుబ్బ నరసయ్య నాయుడు ఆధ్వర్యం వహించినారు.

# పెట్రోల్ బంకుకు రాజకీయ గ్రహణం వీడేనా..

(మొదటి పేజీ తరువాయి)




ఉపఎన్నికల అనివార్యం కావడంతో ప్రచారంలో భాగంగా బద్వేల్ పట్టణం వెనుక పడిందని ఆర్థిక వనరులు లేవని అభివృద్ధి పరిచేలా సహాయం చేయాల ని అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి నాయకులు కోరగా బద్వేల్ పట్టణ అభివృద్ధికిగాను దాదాపుగా 110 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ అధికారుల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌ను నిర్వహించే విధంగా ఏర్పాటు చేశారు. పెట్రోలు బంకు ద్వారా వాహనదారులకు సేవలు అందించే సమయానికి ఎన్నికలు కోడ్ రావడంతో వాయిదా పడింది. ఎన్నికల తర్వాత మరల బద్వేల్ ఎమ్మెల్యేగా డాక్టర్ సుధా వైసిపి పార్టీ ద్వారా గెలవడం జరిగింది. పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం జులై నెలలో చేపడతామని మున్సిపల్ అధికారు లు తెలవడంతో ప్రారంభోత్సవానికి సంసిద్ధం చేశారు. కానీ అనివార్య కార ణాల వల్ల ఆరోజు ప్రారంభోత్సవం వాయిదా పడింది. తిరిగి మున్సిపల్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆగస్టు 15న రాష్ట్ర మంత్రివర్యులు ఫరూక్ ఆధ్వ ర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంకులు ప్రారంభిస్తారని మునిసిపల్ అధికా రులు ప్రకటన విడుదల చేసి ప్రారంభానికి సర్వ సిద్ధం చేశారు. కానీ ప్రారం భోత్సవ ఆహ్వాన పత్రికలు, శిలాఫలకంలో అధికార పార్టీ చెందిన మంత్రులు, నాయకుల ప్రోటో కాల్ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించారని అధి కార పార్టీ నాయకులు అభ్యంతరం తెలపడంతో నాడు ప్రారంభోత్సవానికి అధి కార పార్టీ మంత్రులు నాయకులు హాజరు కాకపోవడంతో ప్రారంభోత్సవ కార్యక్రమం ఆగిపోయింది. అధికార టిడిపి పార్టీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ నాయ కుల ప్రోటోకాల్ విషయంలో అడ్డంకులు రావడంతో పెట్రోల్ బంకు ప్రారం భోత్సవానికి మరల రాజకీయ గ్రహణం పట్టి వాయిదా పడింది. లక్షల రూపా యల డీజిల్, పెట్రోల్ వృధాగా ఆవిరై మున్సిపాలిటీకి నష్టం వాటిల్లితుందని తలలు పట్టుకుంటున్న అధికారులు. ఇప్పటికైనా అటు అధికారులు, ఇటు అధి కార పార్టీ నాయకులు సమన్వయంతో నిర్ణయం తీసుకొని పెట్రోల్ బంకును ప్రారంభించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# హవాలా అడ్డా.. రాజంపేట గడ్డా...

(మొదటి పేజీ తరువాయి)

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: హవాలా ఏ మాట అప్పుడెప్పుడో ఎక్కడో పెద్ద పెద్ద నగరాలలో వినే వాళ్ళం. అయితే ప్రస్తుతం మినిగల్ఫ్‌గా పేరు పొందిన రాజంపేటలో ఇప్పుడు ఎక్కడ చూసినా హవాలా వ్యాపారం గురించే చర్చ జరుగుతుంది. ఇతర దేశాలలో ఉన్న డబ్బు ఎటువంటి బ్యాంక్ లావాదేవీలు లేకుండా నే రాజంపేట లోని హవాలా కింగ్ ల ద్వారా కోట్ల రూపాయలు లావాదేవీలు జరుగుతున్నాయి. పైకి హుండీ వ్యాపారం, గల్ఫ్ దేశాల నుండి వచ్చే సొమ్ములే అనుకుంటున్నా, అనధికారికంగా హవాలా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. రొజు లక్షలాది రూపాయలు చేతులు మారుస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం తో పాటు చట్ట వ్యతిరేకంగా హవాలా వ్యాపారం చేస్తూ నల్ల ధనాన్ని తెల్ల ధనంగా మార్చేస్తూ బాగానే వెనకేసుకుంటున్నారు. మరి ఈ హవాలా కింగ్‌ల దందా చూస్తుంటే అతి త్వరలోనే ముంబై డాన్ లను తలపించేలా తయారయ్యే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మొన్న జరిగిన ఎన్నికలలో కూడా ఈ హవాలా జోరు బాగానే కొనసాగింది అని పలువురు పట్టణ వాసులు ఆరోపిస్తున్నారు.

### పువ్వులు ఆరు కాయలుగా హవాలా డబ్బులు చలామణి

రాజంపేటలో మూడు పువ్వులు ఆరు కాయలుగా హవాలా వ్యాపారం కొనసాగుతోంది. రాజం పేట కు చెందిన ఒక వర్గానికి బడా వ్యక్తి గా చలామణి అవుతూ ఆ వ్యక్తి ఈ వ్యాపారం బైపాస్ లోని షాపులలో, అలాగే మార్కెట్ ఏరియా లోని గల షాపుల యజమానులతో కోట్లాది హవా లా డబ్బులు విస్తృతంగా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రానికి టాక్స్ రూపంలో వచ్చే డబ్బుకు గండి కొడుతూ బ్లాక్ మనీ హుండీ రూపంలో గండి కొడుతున్నారు. కోట్లాది రూపాలు చేతులు మారుస్తూ దర్జాగా అనుచరులను వెంట పెట్టుకుని రాజంపేట నియోజకవర్గం ఆరు మండలాలలో బ్లాక్ మనీ డబ్బులను చాలామందికి చేర వేస్తున్నాడని పలువురి ద్వారా పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై పోలీసు అధికారులు సమగ్ర దర్యాప్తు చేస్తే మరింత సమా చారం లభించడంతో పాటు హవాలను అరికట్టి ప్రభుత్వనికి ట్యాక్స్ అందజేసే వారౌతారనీ పలువురు కోరుచున్నారు.

# మానవ జీవితంలో నీరు ఎంతో విలువైంది

## విద్యార్థులకు వక్తృత్వ పోటీలు..



వల్లూరు మేజర్‌న్యూస్ : మానవ జీవితంలో నీరు ఎంతో విలువైందని వల్లూరు జడ్పీహెచ్ ఎస్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు డాక్టర్ కే శ్రీనివాసులు అన్నారు, సోమవారం వల్లూరు జడ్పీ పాఠ శాలలో నీటి సమస్యలు, పరిష్కా రాలు, మానవ జీవన సరళిలో నీటి ప్రాముఖ్యత అనే అంశంపై విద్యా ర్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు, ప్రతిభ చాటిన విద్యార్థులకు ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో బహుమతులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదిత రులు పాల్గొన్నారు..

# మెడికల్ కాలేజి కి అనుమతులు మంజూరు అయ్యేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కౌన్సిలర్, జేసీఎస్ ఇంఛార్జి పార్నపల్లి కిషోర్



పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల ప్రాంతానికి,రాయలసీమ ప్రాంతానికి చెందిన విద్యార్థులు మన ప్రాంతంలోనే మెడికల్ విద్య ను అభ్యసించాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, పార్లమెం ట్ సభ్యులు అవినాష్ రెడ్డి చొరవతో కొన్ని వందల కోట్లతో కళాశాలను శరవేగంగా నిర్మించడం జరిగింది అని,సార్వత్రిక ఎన్నికల ముందు కళాశాలకు అధ్యాపక అద్యాపకేతర ఫ్యాకల్టీని నియమించి 150 సీట్లకు ప్రవేశా లు కల్పించేలా గత ప్రభుత్వం చర్యలు చేయ డం జరిగిందిఅని అయితే రాష్ట్రం కొత్త ప్ర భుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కళాశాల ఎన్ఎంసి బృందాలు పరి శీలన అనంతరం వైద్య సీట్ల ప్రవేశాల అను మతులకు నీలి నీడలు కమ్ముకున్నాయి అని, ప్రభుత్వాలు మారిపోయిన అంత మాత్రాన లేక రాజకీయ పక్షపాతాల వలన విద్యా రం గం కుంటు పడటం అనేది భవిష్యత్ తరాల కు అరిష్టంఅని, అందుకే పులివెందుల ప్రాం తం మరింత అభివృద్ధి చెందడానికి, పులివెం దుల చుట్టూ పక్కల ప్రాంతాల వారికి ఉపాధి కల్పించేందుకు దోహదపడే మెడికల్ కళా శాలకు అనుమతి వచ్చేలా ప్రభుత్వం అండర్ టేకింగ్ ఇచ్చేలా ప్రతి ఒక్క నాయకులు రాజ కీయాలకు అతీతంగా పోరాడాల్సిన భాధ్యత ఉన్నదని జేసియస్ ఇంఛార్జి, కౌన్సిలర్ పార్న పల్లి కిషోర్ తెలపడం జరిగింది.

# ఘనంగా గణనాథులు నిమజ్జనం



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్: మండలంలో గ్రామ గ్రామాల్లో ఉన్న గణనాథులను నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇంకా కొన్ని మండపాలలో శ్రీ వినాయక స్వామి పూజలు అందుకుంటున్నరు. స్వామి నివాస వీధిలో ఉన్న బాల గణపతి విగ్రహాన్ని మూడవరోజు పిల్లలు పెద్దలు డబ్బు వాయిద్యాలతో మేళ తాళాలతో రంగులు చల్లుకుంటూ టపాసులు పేలుస్తూ భక్తులకు ప్రసాదాలు పంచుతూ ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మం సాగర్ లో నిమజ్జనం నిర్వహించారు. అలాగే ఇటుకల గోపాల్ ఆధ్వర్యంలో రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# నాగల కట్ట యందు చిన్నపిల్లల కోలాట నృత్య ప్రదర్శన



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణం నాలకట్ట యందు గల చంద్ర అంగడి వీధి శనివారం నాడు వినాయక విగ్రహ ప్రతిష్ట జరిపినట్లు నా గలకట్ట వినాయక సేవా సమితి సభ్యులు నరసింహ తెలియజేశారు. అనంతరం చౌడేశ్వరి ఆలయ పూజారి స్వామివారికి పూజా కార్యక్రమాలు జరిపి భక్తులకు ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో నాగలకట్ట ప్రజలు చిన్న పిల్లలు కోలాట నృత్యం అద్భుతంగా ప్రదర్శించారు. కమిటీ సభ్యులు, మహిళలు అల్పాహారాన్ని తయారుచేసి అందించారు కార్యక్రమంలో నాగలకట్ట ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా సాగులో ఉన్న భూమి ఆక్రమన

## తమ ప్రాణాలకు పోలీస్ అధికారులు రక్షణ కల్పించాలి

## రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలి




జమ్మలమడుగు రూరల్, మెజర్ న్యూస్ : జమ్మలమడుగు మండలం గండి కోట కొట్టాలపల్లి గ్రామ సర్వే నెంబర్ 579 లో గత 12 సంవత్సరాల నుండి 5 ఎకరాల 41 సెంట్ల భూమిని సాగు చేస్తూ జీవనం గడుపుతున్నామని,తమ భూమిని అదే గ్రా మానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యం గా ఆక్రమించారని బాధితులు రోటికాడి జయలక్ష్మి, రామకృష్ణలు వాపోయారు. సోమ వారం జమ్మలమడుగు పట్టణంలోని తహసి ల్దార్ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ గత 12 సంవత్సరాల క్రితం ప్రభుత్వం వారు ఇచ్చిన భూమిని కొండ గట్టలను చదును చేసుకుని తయారు చేసుకున్నామన్నారు. వ్యవసాయానికి అనుకూలంగా భూమిని తయారు చేసేందుకు దాదాపు 30 లక్షల రూపాయలు తాము ఆ భూమి పై ఖర్చు చేశామ న్నారు. ఎన్నో వేయప్రయాసాలను భరించి ఆ భూమిలో సాగు చేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తమ భూమి పై వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జ న్యాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సాగు భూమిలో రెండు బోర్లను సైతం వేసుకొని నీటి సౌకర్యం కల్పించామని, దానిని ఓర్వని కొందరు వ్యక్తులు ట్రాన్స్‌ఫార్మర్ లను సైతం చోరీ చేసి ఎత్తుకు వెళ్లారని తెలిపారు. ఆ భూమికి చుట్టూ ప్రహరీ నిర్మించుకొని వ్యవసాయం చేసుకొని జీవనం సాగిచుచున్నామన్నారు. గత కొన్ని నెలలుగా నా భర్త రామకృష్ణ అనారోగ్యం వలన కర్నూల్ ఆసుపత్రిలో ఉండడంతో దీనిని ఆసరాగా తీసుకుని కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించారని ఆవేదన వ్యక్తం చేశారు. సదురు వ్యక్తులు మేము భూమి వద్దకు వస్తే చంపేస్తామని బెదిరిస్తున్నారని, పోలీస్ వారు తమకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. దౌర్జ న్యంగా తమ భూమి ఆక్రమించుకున్న వారి నుండి తమకు ప్రాణహాని ఉందని, పోలీస్ వారు తక్షణమే తమకు రక్షణ కల్పించాలని అన్నారు. అక్రమార్కులు గత వైసీపీ ప్రభుత్వంలో తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేసారని, తమ ఆస్తులపై దాడి చేసి, మా ఆయన రామకృష్ణ ను కొట్ట డం కూడా జరిగిందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ అధికారులు అక్రమార్కుల పై చర్యలు కోరారు

## చిలమకూరు పీహెచ్ఎస్ నందు సురక్షిత అభియాన్



యర్రగుంట్ల,మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ సాయి చరిత రెడ్డి, డాక్టర్ గణేష్‌రెడ్డి ఆధ్వర్యంలో గర్భవతులకు పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఆహారపు అలవాట్లపై, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారణ ప్రాముఖ్యతను, బిడ్డకు బిడ్డకు ఎడమ దాదాపు 3 సంవత్సరాలు గర్భవతులు ప్రసవం కొరకు గవర్నమెంట్ హాస్పిటల్ కి రావాలని, మంచి పోషక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలమకూరు మాజీ సర్పంచ్ మెట్టుపల్లె కొండారెడ్డి కుటుంబ సభ్యులు గర్భవతులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగ ముని రెడ్డి, సూపర్వైజర్ సుభద్ర, స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి, భారతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



కడప, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ నియమితులయ్యారు. ఆమేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీలోని వివిధ హోదాలలో పని పని చేశారు. ప్రధానంగా రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయనకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సిఫారసు మేరకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం కల్పించిన ఏపీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కే.సి. వేణుగోపాల్ , కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. చాలా కాలం నుండి తాను కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. సామాన్య కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానం లభిస్తుందన్న వాస్తవం తన ద్వారా నిరూపితమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి లీడర్షిప్ ద్వారా కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెందు తోందన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింతగా బలపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక పాలన, సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు.

## నగరంలోనిగణేష్ ఉత్సవాలలో స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్‌బాబును సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు



కడప, ఐటిఐ, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్‌బాబు నగరంలోని గణేశుని విగ్రహాలను సందర్శించించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు వి ఎస్ అమీర్ బాబు ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చెన్నం శెట్టి మురళి, ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులకు స్వామివారి అన్న ప్రసాదాలను, మరియు అన్నదాన కార్యక్రమాన్ని వి ఎస్ అమీర్ బాబు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప తెలుగు యువత మాజీ అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ శ్రీరాములు, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, డాక్టర్ వరకుమార్ ,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నందిపల్లి చెరువులోనే నిమజ్జనం చేసుకోవాలి

### ఎస్సై తిరుపాల్ నాయక్

వేంపల్లె, మేజర్‌న్యూస్: మండలంలోని నందిపల్లి గ్రామంలో ఉన్న చెరువులోనే వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసుకోవాలని ఎస్సై తిరుపాల్ నాయక్ తెలిపారు. వేరే చోట ఎక్కడేకాని నిమజ్జనానికి అనుమతి లేదన్నారు. అలాగే వినాయక విగ్రహ ఊరేగింపులో, నిమజ్జనానికి చిన్న పిల్లలను వెంట తీసుకెళ్లద్దని వేంపల్లె మండల, పట్టణ ప్రజలకు ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## వి కొత్తపల్లిలో పోషకాహార మాసోత్సవం



వేముల మేజర్‌న్యూస్: వేముల మండలంలోని స్థానిక వి.కొత్తపల్లి గ్రామంలో ఉన్నటువంటి 2వ అంగన్వాడి కేంద్రం నందు సోమవారం ఉదయం పోషకాహార మాసోత్సవం రెండో వారం కార్యక్రమంను ఐసిడిఎస్ సూపర్వైజర్ హసీనా ఆధ్వర్యం లో చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం నందు తక్కువ బరువు ఎత్తు ఉండే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చూసించరు, ఏఎన్ఎం ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు చేయించడం జరిగినది, పిల్లలకు పౌష్టిక ఆహారము, గురించి అవగాహన కల్పించారు. రక్తహీనత రాకుండా కుండా ఐరన్ సిరప్ వాడాలని తెలపడం జరిగినది. అంతే కాకుండా ఈ కార్యక్రమము నందు అనీమియా గురించి తల్లులకు కిశోర బాలికలకు ఇతరులకు అవగాహన కల్పించడం జరిగినది.

## కొండపల్లి కి నేషనల్ అవార్డు



బద్వేలు, మేజర్‌న్యూస్: యోగివేమన యూనివర్సిటీ ఈసీ మెంబరు కొండపల్లిచిన్న సుబ్బారావు కి బెంగళూరు చెందిన సోమల రాజు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డుకు ఎంపిక చేసినట్లు కార్యనిర్వాహకులు ఆహ్వానం పంపించారని ఆయన తెలిపారు. ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని రాజకీయంగా సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషదాయకమని అవార్డు రావడం వలన మరింత బాధ్యతగా సామాజిక కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ అవార్డును ఈ నెల 14వ తేదీన బెంగళూరు పట్టణంలో సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు ప్రధానం చేయబడుతుందని ఆహ్వానం పంపించారని తెలియచేశారు. అవార్డు ఎంపిక చేసినందుకు కార్యనిర్వాహకులకు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య సేవలు అందించండి

### మాతృ మరణాలు శిశు మరణాలను అరికడదాం.. మెడికల్ ఆఫీసర్. డా. జె.వినయకుమార్



బద్వేలు, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ సురక్షిత కార్యక్రమంలో భాగంగా బద్వేల్ మండలంలోని తొట్టి గారిపల్లె ప్రాథమిక చికిత్స కేంద్రంలో డాక్టర్ వినయకుమార్, డాక్టర్ విశ్వంత ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని అలా చేయడం వల్ల తల్లికి బిడ్డకు ప్రమాదమని వివరించారు. గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకొని అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రాథమిక కేంద్రం లోని వైద్యాధికారులు సిబ్బంది సూచనల మేరకు మందులు వాడాలని తెలిపారు వైద్యాధికారి సూచనల మేరకు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తే తల్లి శిశు మరణాలు అరికట్టవచ్చని ననారు.మండలం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భిణీ స్త్రీలు అందరికీ సరైన ఆరోగ్య పరీక్షలు, వైద్య సేవలు అందించి, మరియు ముఖ్యంగా కష్టతరమైనటువంటి గర్భిణీ స్త్రీలను గుర్తించి 102,108 వాహనము ఉపయోగించుకొని, సరైన సమయంలో సరైన చికిత్సను అందించవలసినదిగా సిబ్బంది కి ఆదేశించడమైనది, అదేవిధంగా సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, ఎక్కువగా జర్వలు ఉన్నందువలన పరిసరాల, పారిశుధ్య పైన ప్రజలకు అవగాహన కల్పించి, విలేజ్ హెల్త్ క్లినిక్ నందును, ఆరోగ్య కార్యకర్తలు దగ్గర, అందుబాటులో ఉంచవలసినదిగా ఆరోగ్య సిబ్బందికి సలహాలు సూచనలు ఇవ్వడం అయినది, అనంతరం గర్భిణీ స్త్రీ లకు పరీక్షలు నిర్వహించిన అనంతరం తిరువెంగళాపురం విలేజ్ క్లినిక్ సిబ్బంది సహకారం తొ పండ్లు, మధ్యాహ్నం భోజనం మెడికల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్స్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ గర్భిణీ స్త్రీ లకు ఆరోగ్య విద్య ద్వారా గుర్నమెంట ఆసుపత్రి కాన్పు, ప్రధాన మంత్రి మాతృత్వ యోజన ప్రోగ్రాము, పి.సి.పి.ఎన్. టీ చట్టం గురించి, పోషకాహారం ఆగాహన కలిపించడమైనది.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్, డాక్టర్, వినయ కుమార్, డాక్టర్ విశ్వంత,హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి విలేజి హెల్త్ క్లినిక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, హెల్త్ సూపెర్వైసర్ కె. వెంకటమ్మ, హెల్త్ అసిస్టెంట్ జనార్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు,పాల్గొన్నారు.

## లింగాల మండల వ్యాప్తంగా వినాయక స్వామి నిమజ్జనం



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వినాయక నిమజ్జనాలు ఘనంగా నిర్వహించారు. ఎగువపల్లి గ్రామంలో అన్నదాన కార్యక్రమాలు ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. అలాగే వినాయక స్వామి లడ్డు వేలం పాట శ్రీ సీతారాముల స్వామి గుడి వద్ద వినాయక స్వామి లడ్డు ప్రసాదం దుబ్బాల రవిచంద్రారెడ్డి 5700 రూపాయలు పాడగా, శ్రీ ఆంజనేయ స్వామి గుడి వద్ద వినాయక స్వామి లడ్డు ప్రసాదం గుమ్మడి సాని మహానంద రెడ్డి 16000 రూపాయలు పాట పాడారు. అనంతరం వినాయక స్వామి నిమజ్జనం కార్యక్రమంలో ఎగువపల్లి గ్రామంలోని పిల్లలు పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని వినాయక స్వామి నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

# కనులపండుగలా శ్రీవారి నగర్ గణేషుడి నిమజ్జనం

## - రూ.25 వేలకు లడ్డును దక్కించుకొన్న శశాంత్



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణం శ్రీవారి నగర్ నందు అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది. స్థానిక గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆధ్యాత్మిక పండుగ వాతావరణంలో లడ్డు వేలం పాట కొనసాగింది. వినాయకుడి లడ్డు వేలంపాటలో టిటిడి కళావతి కృష్ణ మనవడు శశాంత్ రూ. 25 వేలకు హెచ్చుపాటదారుగా నిలిచి స్వామి వారి లడ్డును దక్కించుకొన్నాడు. దీంతో స్థానిక ఉత్సవ కమిటీ సభ్యులు హెచ్చుపాటదారైన శశాంత్ ను సన్మానించి స్వామివారి లడ్డు మరియు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం పెద్దఎత్తున భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు.గణపతి స్వామి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కోలాటం,డీజే,చెక్క భజనలతో శ్రీవారి నగర్ నందు ఊరేగింపు కొనసాగింది.ఇందులో భాగంగా శ్రీవారి నగర్ నుండి తట్టివారిపల్లె చెరువు వరకు కన్నులపండుగగా భక్తిభావంతో ఊరేగింపుగా వెళ్లి చెరువులో వినాయక నిమర్జన కార్యక్రమం పూర్తిచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీవారినగర్ కు చెందిన వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు,స్వామివారి భక్తులు,స్థానిక శ్రీవారి నగర్ ప్రజలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడవ రోజుకు చేరిన ఆప్కాస్ సిబ్బంది నిరసనలు

## - ఏఐటీయూసీ నాయకుల సంఘీభావం




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బందికి పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలంటూ ఏడు రోజులుగా నిరసన తెలియజేస్తున్నా మెడికల్ సూపరింటెండెంట్, ఆప్కాస్ ఉన్నతాధి కారులు పట్టిపట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని తక్షణమే ఆప్కాస్ సిబ్బం దికి పెండింగులో ఉన్న 13 నెలలు మరియు ఏడునెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమ వారం ఏడవ రోజు నిరసన కొనసాగించారు. పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని, అధికారుల నిర్లక్ష్యం నసించాలంటూ ఏఐటీయూసీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది ఏడాది పాటు వేతనాలు చెల్లించకపోతే ఎలా బ్రతకాలని అధికారులను ప్రశ్నించారు.ఆసుపత్రి ముందు ఐదు రోజులుగా ఆప్కాస్ సిబ్బంది నిరసనలు తెలియజేస్తున్నా అధికారులు మాత్రం మాకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తు న్నారని ఆరోపించారు. ఆప్కాస్ అధికారులతో సంప్రదింపులు జరిపి తక్షణమే పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణప్ప,ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల నాయకులు మురళి, జ్ఞానశేఖర్, జమీల్, అప్సానా, తులసి, మృదుల, ఉష, చంద్రిక, గంగాదేవి, రేవతి పాల్గొన్నారు.

# భక్తులను ఆకట్టుకుంటున్న 20వ వార్డు గణపయ్య



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని 20వ వార్డు నందు కౌన్సిలర్ తులసి, టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడు అయ్యప్ప అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నాడు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్డులో 20వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయకుడు ఎంతో అద్భుతంగా ఉందని కితాబునిచ్చారు.కౌన్సిలర్ తులసి,సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారిల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని, ప్రతిరోజు భక్తులకు ప్రసాదాన్ని పంపిణి చేస్తూ మన సంస్కృతి,సాంప్రదాయాలకు అద్దం పడుతున్నారని కొనియాడారు.అనంతరం కౌన్సిలర్ తులసి రామకృష్ణ మాట్లాడుతూ వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించడం ఆనందంగా ఉందన్నారు.బొజ్జ గణపయ్య ఆశీస్సులతో ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది వార్డులో ఎంతో ఘనంగా వినాయక చవితి వేడుకలు జరుపుకుంటున్నామన్నారు.నిమజ్జన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మనస్థాపంతో విషం తాగి వివాహిత ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్,మేజర్ న్యూస్ : విషం తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన సోమవారం మదనపల్లెలో వెలుగు చూసింది.రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు పట్టణంలోని పుంగనూరు రోడ్డు,బసినికొండలో నివాసం ఉంటున్న శివ పెళ్లి శుభ కార్యాలకు పూల డిజైనింగ్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆర్డర్లు ఎక్కువగా రావడంతో బిజీ అయిపోయాడు. ఇదే సమయంలో భార్య భారతి (34) వినాయక చవితి సందర్భంగా శనివారం రోజున పుట్టింటికి వెళ్తానని భర్తను అడగడంతో అతను వద్దని చెప్పాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై పండుగ రోజు రాత్రి ఇంట్లో ఉన్న యాసిడ్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన భర్త, కుటుంబ సభ్యులు బాధితురాలిని స్థానికంగా ఉన్న ప్రభుత్వ,ప్రయివేట్ ఆస్పత్రులలో వైద్యం చేయించారు.పరిస్థితి మరింత విషమించడంతో తిరుపతి స్విమ్స్ ఆసుపత్రి తీసుకెళ్లారు.అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందింది.సిఐ రామచంద్ర ఆదేశాల మేరకు ఏఎస్ఐ రమణ తిరుపతికి వెళ్లి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# గణనాథుడు సేవలో రాజా నాయుడు



సిద్ధవటం మేజర్ న్యూస్ సిద్ధవటం మండలం జంగాలపల్లె గ్రామపంచాయతీ కమ్మ పాలెం, జంగాలపల్లె వెలుగు పల్లె గ్రామాల్లో వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామస్తులు ఉత్సవ కమిటీ పిలుపుమేరకు ఆయా గ్రామాల్లో రాజంపేట నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ యువనేత దారపునేని రాజా నాయుడు ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు కమ్మ పాలెం ఎస్సీ కాలనీలో గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గణేష్ విగ్రహానికి రూ. 17,000లు అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జరిగే గణేష్ ఉత్సవాల్లో ఈ ఏడాది కూడా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని జంగాలపల్లి గ్రామ పంచాయతీలో ఉత్సవ కమిటీ వారు చూపించిన ఆదరణ ప్రేమ ఎప్పటికీ మరువలేని విషయమని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భగవంతుడు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన అన్నారు కార్యక్రమంలో అయ్యప్ప నాయుడు నాగభూషణం గ్రామ సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు ఓబులేసు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపమంటున్న ఆ కుటుంబం







చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం నేడు వాడవాడలా గణేశుడు ఊరేగింపు నిమజ్జీవన కార్యక్రమాలు జరిగాయి ముఖ్యంగా రాజు గుంట అనుంపల్లి చిట్వేలు లో భక్తిశ్రద్ధలతో నిమజ్జీవన కార్యక్రమాలు లో ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడంతోపాటు ఉత్సవంలో పాల్గొన్నారు కేవిఎస్ అగ్రహారానికి చెందిన పెంచలయ్య సోషల్ వర్కర్ పెయింటర్ పెంచలయ్య కె ఎస్ అగ్రహారంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఆ కార్యక్రమానికి కె ఎస్ అగ్రహారంతో పాటు బయట ప్రాంతాల నుంచి కూడా ప్రజలు భారీ స్థాయిలో రావడం జరిగింది పెంచలయ్యకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అన్నది ఒక అలవాటుగా మారిపోయింది గత సంవత్సరంలో కూడా చిట్వేలి లో ఉదయం అల్పాహార విందును గణేశుడు దగ్గర ఏర్పాటు చేశాడు సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటాడు చిట్వేల్ హెల్ప్ లైన్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకు ఎప్పుడూ కూడా మంచి చేయడంలో ముందు ఉండడం జరుగుతుంది అలాగే కె ఎస్ అగ్రహారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకి ఆయన పెయింటింగ్ ఏర్పాట్లు కూడా చేశాడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన గురించి చాలా విషయాలు సమాజానికి తెలుస్తాయి తన దగ్గర దాదాపు 50 మంది వర్కర్లకు పని కల్పిస్తూ వారందరిని తన కుటుంబ సభ్యులు లాగా చూడడం ఆయనకు మాత్రమే సాధ్యం మంచితనానికి మారుపేరు అజాతశత్రువుగా పెంచలయ్యకు పేరు ఉంది రాజకీయాలలో కూడా చురుకుగా వ్యవహరిస్తాడు ఆయన మరెన్నో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మంచి చేయాలని ఆశిద్దాం

# ప్రశాంతంగా వినాయకుని నిమజ్జనం



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ కొత్తపల్లిలో మండల కేంద్రమైన రామాపురంలో చిట్లూరు పంచాయతీ చెన్నిక్కాయల పల్లెలో మరో పలు గ్రామాలలో సోమవారం వినాయక నిమజ్జనాలు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రశాంతంగా నిర్వహించారు వినాయక చవితి శనివారం రావడంతో పలు గ్రామాలలోని ప్రజలు ఉదయం నుంచే సాయంత్రం వరకు భక్తి భావంతో పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించారు కొత్తపల్లిలో ఈసారి లడ్డు వేలం పాట బండారు శ్రావణ్‌కుమార్ 31,000 బొడ్డులో ఐదు రూపాయలు బిల్లా పాట దక్కించుకున్న వారు మాది నేని లోకేష్ 12 వేలకు పాట దక్కించు కున్నారు. చెరుకు వేలం పాఠం పాడి వెంకటేష్ 521 దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో వేకం నారాయణ చంద్రమౌళి ఆంజనేయులు రాజశేఖర్ తిమ్మారెడ్డి రవి లక్ష్మీ నారాయణ బాబ్జి రమేష్ రమణ పాల్గొన్నారు.

# వినాయకుని దీక్ష మాలలు వేసిన యువకులు



చిన్నమండెం మేజర్ న్యూస్
చిన్నమండెం మండలం గ్రామం బలిజపల్లి నందు శ్రీ వినాయక కమిటీ వారు మండపము నందు ఏర్పాటు చేసిన వినాయక స్వామి విగ్రహం కమిటీలోని దాదాపు 20 మంది యువకులు వినాయక స్వామి మాల ధరించి ఒక నెల నుంచి వినాయక స్వామి దీక్షలో దీక్షలో ఉండి వినాయక స్వామి విగ్రహాన్ని చవితి రోజున ఏర్పాటు చేసి 15వ తేదీ నిమజ్జనం చేయుదురు 13వ తేదీన బలిజపల్లి నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించుదురు

**పేరు మార్పు**

నా పేరు, గొందుపల్లి సుబ్రమణ్యం S/o గోందుపల్లి వెంకట సుబ్బయ్య ఇంటి నెంబర్ 2/44 గొట్టెలమిట్ట, రాంనగర్, రాజంపేట. అన్ని భవిష్యత్ ప్రయోజనాల కోసం నా పేరును ఆధార్ కార్డు ప్రకారం గొందుపల్లి మణిగా మార్చుకోవడం జరిగినది. కావున ప్రతి ఒక్కరు గమనించగలరు.

# చంద్రబాబు అరెస్ట్ జగన్ పతనానికి నాంది

## టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు



**చంద్రబాబు సారథ్యంలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనం**
**కుటుంబ పెద్దకు అన్యాయం జరిగితే ఊరుకుంటామా**
**అదే కసితో చిత్తుచిత్తుగా వైసీపీని ఓడించాం**
**భవిష్యత్తులో జగన్ రాష్ట్రంలో చోటే ఉండదు**

రాజంపేట, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేసిన రోజే జగన్ పతనానికి నాంది మొదలైందని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు తెలియజేశారు. చంద్ర బాబు అక్రమ అరెస్టు అయ్యి ఏడాది పూర్తయిన సందర్భంగా సోమవారంతన క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి టిడిపి కార్యకర్తకు ఇంటి పెద్దగా ఉన్న చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేయడం ఎంత మూర?పు చర్యయో 2024 సార్వత్రిక ఎన్నికలలో జగన్‌కు తెలుసోచ్చిందని,టిడిపి కార్యకర్తలు తలుచుకుంటే ఎంత దారుణమైన పరాజయము రుచి చూపించగలరో జగన్ కు చూపించామని, భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబుతోనే సాధ్యమని ఆయన తెలియజేశారు.

రాష్ట్రంలో విపత్తులు వచ్చినప్పుడు అధికార యంత్రాంగాన్ని ఎలా వినియోగించుకోవాలో చంద్రబాబును చూస్తే అర్థమవుతుందని, టిడిపి అధినేత ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుంటే సైకో జగన్‌రెడ్డి ప్రత్యర్థి పార్టీలను, ప్రజలను ఇబ్బందులకు గురి చేసేందుకే పని చేస్తుంటారని, ఆయన చేసే కుటిల రాజకీయాలకు భవిష్యత్తులో కూడా ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదని ఈ సందర్భంగా చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.

**వరద బాధితులకు అండగా ఉండాలి**

విజయవాడలో వరదల వల్ల నష్టపోయిన వారికి ప్రతి టిడిపి నాయకుడు, కార్యకర్తతో పాటు సామాన్య ప్రజలకు కూడా అండగా ఉండాలని, ఊహించని విపత్కర పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ అండగా నిలిస్తే విజయవాడ త్వరగా కోలుకునే అవకాశం ఉందని, బాధితులకు భరోసా లభిస్తుందని ఆయన తెలియజేశారు. అన్నమయ్య డ్యాం బాధితులు ఇప్పటికీ సాయం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు మనం చూస్తున్నామని, అయితే వరదలు వచ్చిన వెంటనే 24 గంటలు అక్కడే ఉంటూ వరద బాధితులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా ప్రతి నాయకుడు కార్యకర్త ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్,మాజీ రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్,కౌన్సిలర్ రాజేష్,సర్పంచ్ కోటయ్య నాయుడు,8వ వార్డు అధ్యక్షులు మన్నూరు పీరు సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు, అభివృద్ధికి చేయూతనివ్వండి

## కలెక్టర్‌కి మాజీ ఎమ్మెల్సీ బత్యాల వినతి



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో పలు ప్రజా సమస్య లు, అభివృద్ధి కార్యక్రమాలపై సోమ వారం రాయ చోటిలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ని మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు కలసి మన విషయాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక విధి విధానాలు వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆన్లైన్లో టోకెన్ బుకింగ్ చేసుకోవడానికి ఒకే కౌంటర్ ఉందని ఒక నాలుగు కౌంటర్లన్న ఏర్పాటు చేయాలని కోరారు. సుండుపల్లిలో అక్రమంగా మట్టి తరలిస్తున్నారని తాసిల్దారు దృష్టికి తీసుకువచ్చిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా కనీసం పట్టించుకోవడం లేదని మండల కూటమి పార్టీ నేతలు ఫిర్యాదు చేసి వారిపై కఠిని చర్యలు తీసుకోవాలని కోరినట్లుగా తెలియజేశారు. అలాగే రాజంపేట, కోడూరు నియోజకవర్గాలలో పలు చోట్ల బోర్లు మోటార్లు చెడిపోయి త్రాగు నీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే శాంక్షన్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని ఇకపై భూ ఆక్రమణలు జరగకుండా చూడాలని తెలిపారు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చించి వాటికి నిధులు కేటాయించాలని అలాగే ఎన్నో ఏండ్లగా సుండుపల్లిలో తాసిల్దార్ కార్యాలయం రెంటెడ్ బిల్డింగ్లో నడుపుతున్నారు ఇప్పటికైనా దానిపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం తాసిల్దార్ కార్యాలయాన్ని నిర్మించేందుకు తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలలోని పలు సమస్యలపై వచ్చిన ప్రజలు మరియు పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోరమామిళ్లలో ఘనంగా గణేష్ నిమజ్జనం




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మండలంలో మూడవరోజు సోమవారం గణేష్ నిమజ్జనం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండలంలో దాదాపు 30 విగ్రహాలు నిమజ్జనం చేశారు. పోరుమామిళ్ల పట్టణంలో వైశ్య బజార్, శ్రీరామ్ నగర్, చిదానంద నగర్, రెడ్డి నగర్ కొత్త వీధి, మూల వీధి, తంబాబావి వీధి, కొత్త వీధి తదితర వీధులలో కొలువైన విగ్రహాలను టపాసులు, బ్యాండు మేళాలు, డిజెలతో ఊరేగింపుగా పట్టణంలోని పెద్ద మలకత్తువ దగ్గర విగ్రహాలను నిమజ్జనం చేశారు. విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో యువత మరియు మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ ఉత్సాహాన్ని చూపారు. మలకత్తువ వద్ద నిమజ్జన కార్యక్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారికి ఇరువైపులా బారికెట్లు, మరియు లైటింగ్ ఏర్పాటు చేశారు. ఎస్సై కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ ఆర్డీవో, విద్యుత్ శాఖ ఏఈ, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ ఈవో వెంకటసుబ్బయ్య, ఫైర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి ఆధిక ప్రాధాన్యత

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత నిస్తున్నట్లు ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని ఇంది రానగర్ నందు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారించాలని సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో నెలకొన్న సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరానగర్ మురుగునీటి కాలువలు, తాగునీటి సమస్యలు ఉన్నట్లు ప్రజలు తెలిపారని, తాగునీటిని ప్రతి నాలుగు రోజులకు ఒకసారి వదలాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సచివాలయ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి అవసరమైన సేవలను అందించాలన్నారు. ముఖ్యంగా ధ్రువీకరణ పత్రాలను సత్వరం జారీ చేయాలన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు బాధ్యతగా పనిచేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తనను నేరుగా సంప్రదించవచ్చునని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మైలవరం దక్షిణ కాలువ నుండి కమలాపురం చెరువును నింపాలి

## జిల్లా అధికారులకు వినతిపత్రం




కమలాపురం మేజర్‌న్యూస్ : జిల్లాలో వర్షాభావము వల్ల జిల్లాలోని చెరువులు పూర్తిగా అడుగంటి చుక్క నీరు లేకుండా పోయినవి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎన్జీ సుబ్బారెడ్డి తెలిపారు సోమవారం రెక్టరేట్లో జిల్లా అధికారులకు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం నియోజకవర్గంలోని కమలాపురం చదిపిరాళ్ల చెరువులు చుక్కనీరు లేకుండా ఉన్నవి ఇవి ప్రధానంగా పాపాగ్ని నది పారినప్పుడు నదిలో నుండి కట్టుగొమ్మ కాలువ ద్వారా ఈ చెరువు లు నిండేవని అయితే ఈ సంవత్సరం పాపాగ్నది పారకపోవడంతో చెరువుల్లో చుక్కనీరు లేకుండా పోయినది తెలిపారు ఈ సందర్భంగా మైలవరం జలాశయంలో దాదాపు 5 టీఎంసీల నీరు ఉన్న నేపథ్యంలో మైలవరం జలాశయం దక్షిణ కాలం నుండి కమలాపురం చెరువు నింపడం ద్వారా కమలాపురం మండలంలో దాదాపు 3000 ఎకరాలు అయకట్టు సాగయ్యేందుకు అవకాశం ఉంది తెలిపారు కమలాపురం మీరాపురం సి.గోపులాపురం పాచికలపాడు పుట్ల%శీ%పల్లె కొప్పూరు వారి పల్లె తదితర గ్రామాలకు తాగునీటితో పాటు సాగునీరు కూడా అందుతుంది కావున మైలవరం జలాశయం దక్షిణ కాలువ జంబులు తొలగించి నీరు సక్రమంగా పారే విధంగా చర్యలు తీసుకుని కమలాపురం చెరువు నింపాలని ఆంధ్రప్రదేశ్ సంఘం డిమాండ్ చేస్తున్నదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లాఉపాధ్యక్షులు కట్టా యానాదయ్య కమలాపురం సిపిఐ మండల కార్యదర్శి జి నాగేశ్వరరావు రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదులను అధికారులు పరిష్కరించాలి

## అదనపు కమిషనర్ కె. రాకేష్ చంద్రం




కడప, కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : కడప నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నేడు “మీ కోసం” కార్యక్రమం కడప నగరపాలక వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో శాఖాధిపతులు, నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల ఫిర్యాదులు, విన్నతులను స్వీకరించారు. ఈ సందర్భంగా, అదనపు కమిషనర్ కె. రాకేష్ చంద్రం పలు ఫిర్యాదులను స్వీకరించి వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలను విపులంగా చర్చించారు. అదనపు కమిషనర్ గారు సకాలంలో సమస్యలు పరిష్కరించడంలో నగరపాలక సంస్థ యుక్త శ్రద్ధ చూపుతుందని తెలిపారు. కడప నగర పాలక సంస్థ ప్రజల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్లేందుకు నిశ్చయంగా కృషి చేస్తుందని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, సిటీ ప్లానర్ సూరజ్, శాఖధిపతులు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## మూడవరోజు నిమజ్జనానికి వెళ్లిన గణనాయకులు

### వాడ వాడలా అన్నదాన కార్యక్రమాలు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మండల, మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధులలోని వినాయక చవితినిపురస్కరించుకొని కొలువైన గణనాథులు మూడో రోజు కావడంతో నిమజ్జనానికి తరలి వెళ్లాయి. మూడు రోజులపాటు భక్తిశ్రద్ధలతో, గణనాథుని ప్రత్యేక అలంకరణ చేసి,ధూప దీప ,నైవేద్యాలు స్వామివారికి సమర్పించి బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. మూడవరోజు సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బ్యాండ్ వాయిద్యాల మధ్య బాణాసంచాలు పేలుస్తూ బాయ్ బాయ్ గణేశ అంటూ నినాదాలు చేస్తూ ట్రాక్టర్లలో, ఆటోలలో ఇనగనూరు సమీపంలోని మగమూరు వాగులో గణనాథులను నిమర్జనం చేశారు. మగమూరు వాగు వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అలాగే పులివెందుల పట్టణంలోని శ్రీరామాల్ రోడ్డు సమీపంలో నవీన్, కిరణ్ యూత్ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకుని, అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం

### వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు



వల్లూరు మేజర్‌న్యూస్: గణనాథుని దగ్గర అన్నదానం గొప్ప పుణ్య కార్యక్రమం వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ సంజీవ రాయుడు, వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు నాగేశ్వర్ రెడ్డిలు అన్నారు, సోమవారం వల్లూరు మండల కేంద్రంలోని తూర్పు వీధి రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు వినాయకుని విగ్రహం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమం అన్నారు, కుల మత భేదం లేకుండా వినాయకుని అందరూ పూజించి మంచి మంచి కార్యక్రమాలు చేపడతారన్నారు, ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పులివెందుల జిజిహెచ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పులివెందుల మేజర్‌న్యూస్ :పులివెందులలో నూతనంగా ఏర్పాటు చేసిన జిజిహెచ్, మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వాటిలో బాగంగా అక్కడి జనరల్ హాస్పిటల్, టీచింగ్ హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు, ఓపి, ఐపి బ్లాకులు, ఎమర్జెన్సీ వార్డులతో పాటు.. పలు విభాగాలను ఆయన పరిశీలించారు. ఏపీఎంఎస్ఐడిసి కల్పించే సదుపాయాలు, అలాగే వైద్య సిబ్బంది సంఖ్య తదితర వివరాలను సంబంధిత ఆసుపత్రి సూపరింటెండెంట్ అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న రోగులతో వైద్య సదుపాయాలపై, వైద్యులు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు.

## మైలవరం నుండి భారీగా పెన్నానదికి నీటి విడుదల



జమ్మలమడుగు రూరల్, మెజర్‌న్యూస్: జమ్మలమడుగు తాలూకా మైలవరం తాటిరెడ్డి జలాశయం నుండి పెన్నా నదికి నీటిని విడుదల చేస్తున్నట్లు మైలవరం ఏ.ఈ. గౌతంరెడ్డి పత్రిక ముఖంగా తెలియజేస్తున్నారు. శ్రీశైలం జలాల నుండి గండికోట జలాశమునకు 25 టీఎంసీలు నీరు వచ్చి చేరిందని ఎగువ నీటి ఫ్లో ఎక్కువగా ఉన్నందువలన మైలవరం జలాశయంనకు 5.5 టీఎంసీల నీరు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మైలవరం జలాశయం నుండి పెన్నా నదికి 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలియజేశారు. జమ్మలమడుగు పరివాహక ప్రజలు పెన్నా నది దగ్గరకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు సూచించారు.

## 93 వేలకు లడ్డూను కైవసం చేసుకున్న శివకుమార్



సింహాద్రిపురం మేజర్‌న్యూస్ : పులివెందుల మండలం పరిధిలోని నల్లగొండ వారి పల్లె గ్రామంలో సాయిబాబా గుడి సమీపంలో కొలువైన వినాయక విగ్రహ వద్ద సోమవారం వినాయక నిమర్జనా కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలంపాటను నిర్వాహకులు హరి తదితరులు నిర్వహించారు. ఈ 11 కేజీల లడ్డూను గ్రామానికి చెందిన ముద్దన్న గారి శివకుమార్ 93 వేలకు పాట పాడిదక్కించుకున్నారు. లడ్డను దక్కించుకున్న శివకుమార్ను లడ్డూను తలపై పెట్టి బ్యాండు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా బాణాసంచాలు పేలుస్తూ డాన్సులు వేస్తూ ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ఈ లడ్డను వేలంపాటలు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు.

## నిమజ్జనానికి తరలి వెళ్లిన గణనాథుడు



తొండూరు, మేజర్ న్యూస్ : వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం పట్టణాల్లో కొనుగోలు చేసిన వినాయక విగ్రహాలను తమ గ్రామాలకు లారీలలో, ఆటోలలో, ట్రాక్టర్లలో తరలించారు. బోలో గణపతి మహరాజ్ కి జై అంటూ గణపతి బప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ బ్రాండ్ వాయిద్యాల మధ్య గ్రామాలకు వినాయక విగ్రహాలను మండపాలలో కొలువుదీరించారు. సోమవారం మూడవరోజు కావడంతో తెల్లవారుజామున నుండి గణనాధునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేయనున్నారు. ఈ వినాయక విగ్రహాలను గ్రామాలలో పట్టణాలలో నిర్వాహకులు మూడు రోజులు, ఐదు రోజులు, తొమ్మిది రోజులు, 11 రోజులు ఉంచి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తులకు అందజేస్తారు. కొలువుదీరిన వినాయక విగ్రహాలను మూడవరోజు తొండూరు మండలం సైదాపురం సమీపంలో ఉన్న బి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయంలో వినాయక చవితి సంబరాలనుబి వి ఎస్ ఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత బివి సుబ్బారెడ్డి ఘనంగా నిర్వహించారు. సోమవారం ట్రాన్స్పోర్ట్ గ్యారేజీలో కొలువుదీరిన గణనాధుని ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణనాధుని విగ్రహాన్ని బ్యాండ్ వాయిద్యాల మధ్య బాణాసంచాలు పేలుస్తూ రంగులు చల్లుకుంటూ బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ, గణపతి పప్పా మోరియా అంటూ నినాదాలు చేస్తూ ఇనుగునూరు గ్రామం సమీపంలో ఉన్న మొగమూరు వాగులో నిమజ్జనా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా బాలం గోపాల్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి వేడుకలు



వేంపల్లె మేజర్‌న్యూస్ : గత మూడు దశాబ్దాల కాలం నుంచి పాత్రికేయ వృత్తిలో ఉంటూ వేంపల్లె మండలాభివృద్ధికి తనవంతుగా విశేష సేవలు అందిస్తున్న బాలం గోపాల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక ఆర్మీచాయ్ నందు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, రాజకీయవేత్తలు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టెన్నికాయిట్ జిల్లా అధ్యక్షుడు ఎస్బి రవికుమార్, ఏపిడబ్ల్యూజె జిల్లా ఉపాధ్యక్షుడు బి.శివ కేశవరెడ్డి, వేంపల్లె మండల శాఖ గౌరవాధ్యక్షులు ఎస్ఎం బాషా, అధ్యక్షుడు వి.రఘునాథ్ రెడ్డి, కోశాధికారి జిఎస్ ఖదీర్, మీడియా ప్రతినిధి మారుతి ప్రసాద్, బిజెపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, రెడ్డి సంఘం నాయకులు కెవి సుబ్బారెడ్డి, ఉత్తమారెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడి లడ్డు వేలం పాట.. దక్కించుకున్న గురువు రెడ్డి

పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: పెండ్లిమర్రి మండలం, వెల్లటూరు గ్రామంలో వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా, లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన ఇరగమ్ రెడ్డి గురివిరెడ్డి 31 వేల రూపాయలతో వినాయకుని లడ్డును దక్కించుకున్నారు. అలాగే చెరుకు గెడ వేలంపాటలో గ్రామానికి చెందిన కుందేటి సుధాకర్ 5500 రూపాయలతో దక్కించుకున్నారు. అలాగే చెన్నంరాజుపల్లి హరిజన వాడకు చెందిన చెందిన పిల్ల చెన్నుగల సుబ్బరాయుడు వినాయకుడి లడ్డును వేలంపాటలో 11 వేల రూపాయలకు దక్కించుకున్నారు.



సూర్య
10 - 09 - 2024 మంగళవారం

## ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమాలు



కవులాపురం మేజర్ న్యూస్: గత మూడు రోజులుగా పూజలు అందుకుంటున్న గణపయ్యులు నిమజ్జనానికి బయలుదేరారు వినాయక చవితి సందర్భంగా ప్రతిష్టించిన గణపతి విగ్రహాలను సోమవారం మండల పరిధిలోని కమలాపురం చదివిరాల పైడిమాను కాలనీ గోపులాపురం గొల్లపల్లి రామచంద్రాపురం తదితర గ్రామాలలో పూజలు అందుకుంటున్న గణపయ్యులు బాణ సంచారం పేల్చుతూ చిన్నారుల కేరింతల మధ్య ఓ బొజ్జ గణపయ్య ఏట్లో పడితే ఎన్నాళ్ళకొస్తా అంటూ గణపతి పప్పా మోరియా జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నిమజ్జనానికి బయలుదేరారు ప్రజలంతా గత మూడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు చేపట్టారు మరికొన్ని గ్రామాలలో ఐదు రోజులు తొమ్మిది రోజులు కూడా ఏర్పాటు చేసుకున్నారునియోజకవర్గ వ్యాప్తంగా తదితర ప్రాంతాలలో ప్రత్యేక వినాయక విగ్రహా లు తయారు చేసే మండపాలకు తరలించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు నిమజ్జన సమయంలో ఎలాంటి అపసృతులు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు నిమజ్జనానికి వృద్ధులను చిన్నపిల్లలను తీసుకురావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు మండల పరిధిలోని పలు గ్రామాల్లోని కలిసిన వినాయక విగ్రహాలను స్థానిక కుందునదిలో నిమజ్జనానికి తరలించారు చదిపిరాల కమలాపురం శ్రీనగర్ కాలనీ అడ్డరోడ్డు తో పాటు పలు గ్రామాలలో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలంలోని 12 గ్రామ పంచాయతీలలో 71 వినాయకుని విగ్రహాలను భక్తులు ఏర్పాటు చేశారు వినాయకునికి మంటపాలు ఏర్పాటు చేసి భక్తితో వినాయకునికి పూజలు నిర్వహించారు భక్తులు మంటపాల వద్ద అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు సోమవారం మండలంలో 55 వినాయకుని విగ్రహాలు నిమజ్జనం చేశారని అట్లూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు వినాయకుని విగ్రహాలన్నీ సిద్ధపటంలోని పెనాన్నదికి తరలించారు మండల వ్యాప్తంగా మూడు రోజులు పాటు పండ్లు ఫలహారాలతో విశేష పూజలు వినాయకుడు అందుకున్నాడు యువకులు రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేస్తూ డీజే పాటలతో వీధులలో ఊరేగించారు అనంతరం అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు వినాయకుని మంట పాల వద్ద విశేష పూజలు అందుకున్న లడ్డులను వేలం పాటను అన్ని గ్రామాల్లో నిర్వహించారు వేమలూరు గ్రామంలో 56 వేల రూపాయలకు అల్లం శ్రీనివాసులు దక్కించుకున్నారు , దత్తాయపల్లిలో 40 వేల రూపాయలకు పళ్లెం ఎల్లారెడ్డి, చౌటపల్లి 21000, ఎల్లు గారి పల్లి 32000 వరికుంట 80000 కామసముద్రం ఎస్సీ కాలనీ 35500 బీసీ కాలనీ 35000 కలవండ్లపల్లి 96000 మన్యం వారి పల్లి 55000 చిన్న రాచ పల్లె లక్ష రూపాయలు అట్లూరు ఎస్సీ కాలనీలో 40 వేల రూపాయలకు కాకి ఋషి కేశవ లడ్డును సొంతం చేసుకున్నారు కొండూరు కొత్తకోటపాడు గ్రామంలో వైసిపి నాయకుడు దున్నుతల రాజగోపాల్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం లడ్డును వేలంపాటలో శివారెడ్డి 10016 రూపాయలకు సొంతం చేసుకున్నారు అనంతరం బహుమతులను రాజగోపాల్ రెడ్డి విజేతలకు అందజేశారు మండల వ్యాప్తంగా నాయకుని విగ్రహాల వద్ద మంటపాల వద్ద భక్తుల కోలాహలం సాంస్కృతిక కార్యక్రమాలు వీధులలో ఊరేగింపులు భక్తులను ఆకట్టుకున్నాయి నిమజ్జనానికి వెళ్లే వినాయకుని విగ్రహాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్లూరు పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు

## ఘనంగా వినాయకుని నిమజ్జనం



పెండ్లిమర్రి,మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లటూరు, పెండ్లిమర్రి, నంది మండలం గ్రామాల్లో సోమవారం వినాయకుడి నిమజ్జనం చేసేందుకు నంది కడప నగరానికి భక్తులు ట్రాక్టర్ల పై ప్రత్యేక కలంకరణ చేసుకొని మేళ తాళాలతో యువకులు మహిళలు ఊరేగింపుగా సోమవారం పెద్ద ఎత్తున తరలివెళ్లారు ఆ ప్రాంతమంతా భకులతో సందడిగా మారింది తమకి ఇష్టమైన గణనాథుని నీటిలో ముంచేందుకు స్టూడెంట్ సైతం బయలుదేరి వెళ్లడం విశేషం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెండ్లిమర్రి ఎస్సై మధుసూదన్ రెడ్డి గట్టి చర్యలు చేపట్టారు.

## గుండెపోటుతో సుంకర నరసింహారెడ్డి మృతి



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం కామసముద్రం పంచాయతీ లోని చిన్నకామసముద్రం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త సుంకర భాస్కర్ రెడ్డి సోదరుడు సుంకర నరసింహ రెడ్డి వయస్సు 52 సం, సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు ఆయన భార్య కూడా కొద్ది సంవత్సరాలు క్రితం చనిపోయింది అతడికి ఒక కుమార్తె, కొడుకు ఉన్నారు తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మిగిలిపోయారు మృతి చెందిన కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ఆ ఇద్దరు పిల్లలు ప్రభుత్వాన్ని సాయం కోరుతున్నారు .

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య

యర్రగుంట్ల, మేజర్‌న్యూస్ : గణేశ చతుర్థి సందర్భంగా వాడ వాడల కొలువుతీరిన గణనాథులను 1,3,5,7,9,11రోజులల్లో గంగమ్మ ఒడిలోకి, మేల తాళాలు, డప్పు వైద్యాలతో, కోలాటాలతో భక్తిశ్రద్ధలతో గణనాథుని సాగనంపడం చూస్తుంటాం. సోమవారం మూడో రోజు కావటంతో వాడ వాడలా గంగమ్మ ఒడిలోకి పయనమై వెళుతున్న గణపతి విగ్రహాలు. మండలంలో అన్ని గ్రామాలలోని గణనాథులను ఆడ మగ పెద్ద పిల్ల అందరూ కలసి గంగమ్మ ఒడిలోకి సాగనంపుతున్నారు. ఎటు చూసినా నీరు ఉండడంతో తల్లిదండ్రులు వినాయక కమిటీ వారు ప్రమాదాలకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిమజ్జనానికి వెళ్లు వారిని కోరుచున్నారు.

# ఇసుకను అక్రమంగా నిల్వ చేసినా తరలించినా చర్యలు తప్పవు

### ప్రభుత్వం నిర్ణయించిన నిర్వహణ మరియు రవాణా ధరలకే ఇసుకను సరఫరా చేయాలి

### నిఘా నిమిత్తం మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, మేజర్‌న్యూస్: జిల్లాలో ఇసుక అక్రమంగా నిల్వ చేసినా, తరలించినా చట్టపరంగా తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గనులు మరియు రవాణా శాఖ ఆధ్వర్యంలో ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వం ఇసుకను పూర్తిగా ఉచితంగా ఇస్తోంది. కేవలం నిర్వహణ చార్జీలు మరియు రవాణా చార్జీలు మాత్రమే వినియోగదారు చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఎక్కడైనా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జిల్లాలో ఇసుక సరఫరా అమలు విధానాన్ని, సరఫరా సందర్భంగా వాహన చోదకులకు ఏమైనా సమస్యలు ఎదుకొంటున్నారా, వాటి పరిష్కారానికై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, వాహన యజమానులతో పలు అంశాలలో చర్చించారు. ఇసుక బుకింగ్ నిమిత్తం త్వరలో ప్రభుత్వం ఆన్లైన్ విధానాన్ని తీసుకొస్తోందని, అప్పటి నుంచి మరింత పటిష్ఠంగా ఇసుక సరఫరాను పర్యవేక్షణ చేయగలుగుతామని చెప్పారు. వాహన యజమానుల సలహాలను కూడా పరిగణలోకి తీసుకుని ఇసుక సరఫరాలో నిఘా నిమిత్తం జిల్లాలో అవసరమైన చోట్ల మరిన్ని చెక్ పోస్ట్ ల ఏర్పాటు చేయాలని మైనింగ్, రవాణా, పోలీస్ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించి వాహన యజమానుల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు కూడా పరిశీలిస్తామని కలెక్టరు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనింగ్ అధికారి రవికుమార్, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి భరత్, పోలీస్ అధికారులు, ట్రాక్టరు, లారీ, టిప్పరు యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి,మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక కార్యక్రమానికి సంబంధించి ఎప్పటికప్పుడు అర్జీదారుల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలి. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ప్రతి గ్రీవెన్స్ను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుంది. కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలి. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలి. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారు. వారి సమస్యను సావధానంగా వినాలి. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలి. చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం వడ్లపల్లికి చెందిన అమర్నాథరెడ్డి... తన రేషన్ కార్డులో తన కుమారుని పేరు కూడా చేర్పించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. రామసముద్రం మండలం నారిగానివారిపల్లె గ్రామం కొత్త ఇండ్లకు చెందిన శంకరమ్మ... ప్రభుత్వ అనాధీన భూములలో తాను వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటున్నానని... తన బ్రతుకుతెరువు నిమిత్తం కొంత భూమిని ఇప్పించాలని కలెక్టరుకు అర్జీ సమర్పించారు. రాజంపేట మండలంలో కూచివారిపల్లె గ్రామం ఎన్టీఆర్ కాలనీలో నివసించే ఆర్ భారతి... నేను కడు పేదరాలిని. ఇళ్లలో పాచి పనులు చేసుకుని బ్రతుకు వెళ్లదీస్తున్నాను. నివసించడానికి ఇల్లు లేదు. ప్రభుత్వ గృహాన్ని మంజూరు చేయించవలసిందిగా విన్నవిస్తూ కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.